18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 22 ఆగస్టు 2024 పేజీలు : 9

హిమాయత్‌సాగర్‌లో బడా నాయకుల

## అక్రమ నిర్మాణాలపై చర్యలుండేనా..?



నిర్మాణాలు చేపడుతున్న దృశ్యం

2లో

- ఆగమేఘాల మీద నిర్మాణాలను కూల్చివేస్తున్న హైడ్రాతో బెంబేలెత్తుతున్న సామాన్యులు
- బడా నాయకుల నిర్మాణాల మాటేంటంటూ చర్చించుకుంటున్న ప్రజలు
- మాజీ మంత్రులు, ప్రస్తుత మంత్రులు, ముఖ్య నాయకుల అక్రమ నిర్మాణాలపై కూడా ఫోకస్ చేయాలంటూ కోరుతున్న ప్రజలు

# హైడ్రా విత్ డ్రా నా....

# ఈ పాపం ఎవరిది....



- ▶▶ శిఖం సరే బఫర్ 111 జీవోలో అక్రమ నిర్మాణాల సంగతేంటి
- ▶▶ శిఖం భూమికి ఆనుకొని పట్టా ఉంటే ఎన్ని నిర్మాణాలైనా చేయొచ్చా
- ▶▶ గండిపేట్ చెరువులో బోరు మోటర్ వేసి ప్రవేటు వ్యక్తులు నీళ్లు వాడుకున్నా పట్టించుకోని జలమండలి అధికారులు
- ▶▶ జలాశయం నీళ్లు ప్రవేట్ వ్యక్తులు వాడుకుంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన చర్యలు శూన్యం
- ▶▶ రాజకీయ వ్యక్తులకు లొంగుతున్నట్లేనా

మొయినాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యంగా హైదరాబాదులో హైడ్రా పేరు వింటేనే అక్రమార్కుల గుండెల్లో గుగులు పుడుతుంది హైడ్రా కమీషనర్ రంగనాథ్ నేతృత్వంలో అక్రమ కబ్జాలను నెగ్గు తేల్చుగా తాజాగా శివారు ప్రాంతంలో విస్తరించి ఉన్న జంట జలాశయాలు గండిపేట్ లేకులపై దృష్టి సారించి గత ఆదివారం ఉదయాన్నే చిలుకూరు హిమాయత్ నగర్ అపోజిగూడ రెవెన్యూ లో ఉన్న గండిపేట్ జలాశయం శిఖం భూమి కబ్జాకు గురైందని తేల్చిన హైడ్రాధికారులు రెండు హిటాచీలు రెండు జెసిబి ల సాయంతో శిఖం భూమి కబ్జా చేసి అక్రమంగా వెలిసిన విలాసవంతమైన భవనాలను నేలమట్టం చేశారు మిగతా 2లో

# జల్‌పల్లిలో అంతే...

## వర్షాలు పడ్డా,పడకున్నా డ్రైనేజీ పొంగుడే

- ★రోడ్లపై ఎక్కడ చూసినా చెత్త, వీధులలో డ్రైనేజీ నీరు
- ★నాయకుల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యం...శరా మామూలే అంటున్న ప్రజలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):జల్ పల్లి మున్సిపాలిటీలో రోడ్లపై చెత్త చెదారం,వీధులలో డ్రైనేజీ మురుగునీరు పారడం ఇది శరా మామూలే అంటున్నారు జల్ పల్లిలో నివసిస్తున్న ప్రజలు. ఎందుకంటే ఇక్కడున్న నాయకుల అలసత్వంతో అధికారుల నిర్లక్ష్యంతో విసుగు చెంది ఫిర్యాదులు చేయడం లేదంటున్నారు.ఎందుకంటే...జల్ పల్లిలో అంతే...వర్షాలు పడ్డ డ్రైనేజీ మురుగునీరు పొంగుతుంది,పడుకున్న పొంగుతుంది.ఫిర్యాదులు చేసిన పట్టించుకోరు, పట్టించుకున్న తమ సమస్యలను తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకుంటారే తప్ప శాశ్వత పరిష్కారం లభించదు అంటున్నారు. మిగతా 2లో

# తాండూరులో దద్దరిల్లిన మాలల ఐక్యవేదిక నిరసన ప్రోగ్రామ్

- ▶▶ బూటకపు వర్గీకరణను రద్దు చేయాలి
- ▶▶ గర్జించిన మాల నేతలు
- ▶▶ ప్రధాన వీదుల్లో నిరసన చేపట్టిన నేతలు



తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 21)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణములో బుదవారం నాడు మాలలు గర్జించి నిరసన కార్యక్రమం చేపట్టారు తమ నిరసనను దద్దరిల్ల గొట్టారు ఎస్ సి వర్గీకరణ తీర్పును నిరసిస్తూ దేశ వ్యాప్తంగా మాలల ఐక్యవేదిక ప్రతినిథులు పిలుపు మేరకు తాండూరు లో కుడా నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా అంబేద్కర్ సెంటర్ కు చేరుకొని అంబేద్కర్ విగ్రహం కు పూల దండలు వేశారు. పట్టణంలోని ప్రధాన వీదుల గుండా బైక్ ల పై నిరసన ర్యాలీ నిర్వహించారు బస్ స్టేషన్ చేరుకో నీ బసల రాక పోకలు అడ్డుకొని నిరసన తెలిపారు. ఆర్డీఓ, డీఎస్పీ కార్యాలయలకు చేరుకొని అధికారులతో సమావేశమై నిరసన తెలిపారు ఎస్ సి వర్గీకరణ వద్దు ఇక్యతనే ముద్దు అని నినాదాలు చేశారు. మిగతా 2లో

# నాణ్యతతో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలి

## ★ జిల్లా స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్, జెడ్పి సీఈవో సుధీర్



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21)ః అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనులు నాణ్యతయుతంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. బుధవారం తాండూరు మండల పరిధిలోని గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో మరుగుదొడ్ల మూత్రశాలల నిర్మాణం పనులను పరిశీలించి డి ఎం ఎఫ్ టి నిధులతో అంతారం అంతారం తాండలో నాలుగు లక్షల రూపాయలతో లను నిర్మించారు బుధవారం వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సీసీ రోడ్డు పనులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సిడిపిఓ శ్రీలక్ష్మి, ప్రతి ఏఎన్ఎం, ఆశ వర్కర్,అంగన్వాడి టీచర్లు, ప్రతి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తూ ప్రతి ఇంటిలో జ్వరం కానీ ఇతర, అనారోగ్యాలతో ఉన్న వారి లిస్ట్ ను రూపొందించాలని ఎప్పటికప్పుడు డిఎం ఎచ్ఓ,మా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద నిర్మిస్తున్న అదనపు పనులు మరమ్మత్తులను నాణ్యంగా ఏర్పాటు చేయాలని ప్రతి గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు మహిళా సంఘాల గ్రూప్ లీడర్ బుక్ కీపర్ లు నాణ్యంగా పనులు చేయించాలని పేర్కొన్నారు. ఆంతారం గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద జరుగుతున్న వివిధ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో ఒకే మరుగుదొడ్డి ఉండడం వల్ల విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంటుందని, అదనంగా మరుగుదొడ్డి నిర్మాణలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కు సూచించారు. మరుగుదొడ్లకు బిగించిన ప్లైవుడ్ డోర్లను తొలగించి వాటి స్థానంలో వేరే వాటీని బిగించాలని ఆయన తెలిపారు. మరుగుదొడ్లకు నీటి సరఫరా తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీలలో చేపడుతున్న పనుల్లో భాగంగా పెయింటింగు, లైట్లు, ఫ్యానులు, బోర్డు సౌకర్యాలను కచ్చితంగా కల్పించాలని అధికారులకు సూచించారు. డి ఎం ఎఫ్ టి నిధులతో వేసిన బోర్ వెల్, సీసీ రోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ డివిజన్ పంచాయతీ రాజ్ ఈఈ సత్యనారాయణ రెడ్డి, డి నాగభూషణం, డి ఎల్ పి ఓ శంకర్ నాయక్,ఎంపీడీవో విశ్వ ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈలు సంతోష్, నందిని,సిడిపిఓ శ్రీలక్ష్మి, ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సూర్య

గురువారం
22 ఆగస్టు 2024

# హైడ్రా విత్ డ్రా నా....







**మొదటిపేజీ తరువాయి...** ఈ విషయం తెలుసుకున్న స్థానికులు హైదరాబాద్ తీరుపై ప్రశంసల వర్షం కురిపించారు కానీ చిలుకూరు రెవెన్యూలో వెలసిన అక్రమ బెస్ట్ సైడ్ వెంచర్ లో హైడ్రాధికారులు కూల్చిన భవనాలకు ఆనుకొని ఉన్న ట్రిబుల్ వన్ జీవో పట్టా సర్వే  నంబర్లలో ఇంకా పదుల సంఖ్యలో విలాసవంతమైన భవనాలు ఉన్నాయి వెస్సైడ్ వెంచర్ వెలిసిన ఈ భవనాలు 111 జీవో లో ఉన్నాయని వాటి జోలికి హైడ్రా అధికారులు ఎవరూ రారు అనే ధీమాతో అక్రమ నిర్మాణదారులు అంటున్నారు పూర్తిగా ఎఫ్టిఎల్ బఫర్ కు ఆనుకొని నిర్మితమైన ఈ అక్రమ నిర్మాణాలు ఎవరి పరిధిలోకి వస్తాయి వీటిని ఎవరు కూలుస్తారు మరి అని హైడ్రా అధికారులను కొందరు విలేకరులు అడిగితే అవి మా పరిధిలోకి రావు సంబంధిత పంచాయతీ అధికారులకు వస్తాయని అంటున్నారు కానీ పంచాయతీ అధికారులు మాత్రం పునాదుల నుండి ఆ భవనాలపై ఫిర్యాదులు చేసిన ఏమాత్రం పట్టించుకోకుండా వారి వాటాలు వారు తీసుకొని వెళుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు ఎలాంటి నిర్మాణాలు కట్టవద్దని ఇలాంటి ప్రహరీ గోడలు నిర్మించోదని ఒకవేళ 111 జీవో లో ఎలాంటి నిర్మాణాలు నిర్మించాలన్న హెచ్ఎండిఏ అనుమతులు తప్పనిసరి కానీ ఈ అక్రమ నిర్మాణదారులకు ఇవేమీ పట్టవు ఈ అక్రమ నిర్మాణాలు పూర్తిగా ఇక భూమికి ఆనుకొని ఉంటాయి అయితే గ్రామపంచాయతీ కార్యదర్శులు అక్రమ నిర్మాణాల దారుల వద్ద డబ్బులకు లాలాజపడి మండల ఎంపీ ఓ కు డిఎల్పిఓ డిపిఓ స్థాయి వరకు ముడుపులు అందిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు శకం బఫర్ జోన్ లో ఉన్న నిర్మాణాలను కూల్చినంతమాత్రాన గండిపేట హిమాయత్ సాగర్ జలాశయాలు కలుస్తాం కాకుండా ఉంటాయా అంటే కచ్చితంగా కలుషితం అవుతాయని సమాధానం వస్తుంది అయినా అధికారులు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తూ గండిపేట్ కు అనుకొని గ్యాస్ మెంట్ ఏరియాలో ఎలాంటి ప్రహరీ గోడలు నిర్మించవద్దు ఎలాంటి భవన నిర్మాణాలు చెయ్యొద్దు అని స్థానికులు ఫిర్యాదులు చేస్తే అప్పుడు టిఆర్ఎస్ను నాయకులు అని ఇప్పుడు కాంగ్రెస్ నాయకులవని చెబుతూ విషయాన్ని దాటేస్తుండడం గమనార్ధం. మరి ట్రిబుల్ వన్ జీవో ఐఏఎస్ ఐపీఎస్ రాజకీయ నాయకులకు వర్తించవా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు హైదరాబాద్లో ఇప్పుడు హడలెత్తిస్తున్న హైడ్రాధికారులకు శిఖం చుట్టూ ఉన్న పట్టా భూమిలో కూడా అక్రమంగా నిర్మితమైన భవనాల కూల్చివేతలపై ఒకసారి దృష్టి సారించాలని స్థానికులు కోరుకుంటున్నార

## తాండూరులో దద్దరిల్లిన మాలల ఐక్యవేదిక నిరసన ప్రోగ్రామ్



**మొదటిపేజీ తరువాయి...** బిజెపి అగ్రనేత ల కనుసన్నల్లో జరిగిన బూటకపు తీర్పు అని మాల నేతలు నినాదాలు చేశారు వెంటనే బూటకపు తీర్పును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. బెంచ్ లో మెజార్టీ లేకున్న కొందరు కుట్ర కుతంత్రాలతోనీ తీర్పు ఇచ్చారు అని పేర్కొన్నారు అతి పెద్ద దేశ వ్యాప్తంగా కొన్నేళ్ల నుంచి నెల కోని ఉన్న జటిలమైన సమస్యను తప్పుడు తీర్పుతో సరిపెట్టడం బావ్యం కాదు అని వారు పేర్కొన్నారు తాండూరు పోలీస్ లు మాల నేతలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ కార్యక్రమంలో  మాల నేతలు పటేల్ కిష్టయ్య, నీర టి హన్మంతు, మల్లప్ప, కాశ్యప్ప, రాములు, సురేష్, పురుషోత్తం, బాల్ రాజ్, బక్కని విజయ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జల్‌పల్లిలో అంతే...



**మొదటిపేజీ తరువాయి...** అక్కడి ప్రజలు.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో 16,17,18,19,20వ వార్డులలో నిత్యం రోడ్లపై డ్రైనేజీ నీరు పొంగుతూ,వాటికి తోడు రోడ్లపై ఎక్కడ చూసినా చెత్తాచెదారాలతో దర్శనమిస్తున్నాయి.డ్రైనేజీ అవుట్లెన్లు ఉన్న ఎగువ నుండి వచ్చే మురుగునీరు దిగువకు వెళ్లకుండా చెత్తాచెదారాలతో నిండి,లీకేజీలకు కారణమవుతున్నాయి.అందుకుగాను డ్రైనేజీ పనులలో నిర్లక్ష్యం వహించడమే దీనికి కారణం అంటున్నారు. ఎప్పటికప్పుడు డ్రైనేజీ లీకేజీల వద్ద గల్ఫర్ మిషిన్ తో క్లీనింగ్ చేస్తే డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం ఉంటుంది.కానీ జల్ పల్లిలో సిబ్బంది అధికారుల మాటకు విరుద్ధంగా పనిచేయడమే దీనికి నిదర్శనం అంటున్నారు ప్రజలు.అలాగే చెత్తను సేకరించే ఆటో ట్రాలీలు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఇంటింటికి చేరడం లేదంటున్నారు.ఒకవేళ ఇంటింటికి వచ్చిన అది రెండు రోజులకు మూడు రోజులకు ఒకసారి రావడం రోజువారి చెత్తను రహదారుల వెంట  పడేసి వెళ్ళిపోతున్నారు ప్రజలు.అధికారులు,నాయకులు మున్సిపాలిటీలో నివసిస్తున్న ప్రజలకు చెత్తపై సరైన అవగాహన కల్పిస్తూ,చెత్తను సేకరించే ఆటో ట్రాలీని ప్రతి ఇంటికి పంపిస్తూ చెత్తను సేకరించాలని కోరుతున్నారు.అంతేకాకుండా రోడ్లపై వేస్తున్న చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని వేడుకుంటున్నారు జల్ పల్లి ప్రజలు.మనం పరిశుభ్రంగా ఉందాం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం.

## హిమాయత్‌సాగర్‌లో బడా నాయకుల అక్రమ నిర్మాణాలపై చర్యలుండేనా..?



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21) : రోజురోజుకు చెరువులలో కుంటలలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) కూల్చివేస్తుంది. హైడ్రా కూల్చివేతలతో రాష్ట్రంలో అక్రమ నిర్మాణదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎక్కడ తమ నిర్మాణాలపై హైడ్రా పడుతుందో అంటూ అందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో కీలకమైన జంట జలాశయాలలోని ఒకటైన హిమాయత్‌సాగర్ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మించిన నిర్మాణాలను తొలగిస్తుందా అని స్థానిక ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. అయితే హిమాయత్‌సాగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో రాష్ట్రాన్ని శాసించే మంత్రులు, ముఖ్యమైన నాయకుల నివాసాలు ఉండటంతో ఈ ప్రాంతంలో హైడ్రా చర్యలు తీసుకుంటుందా లేదా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. సామాన్యుల కట్టడాలపై హైడ్రా అధికారులు ప్రతాపం చూపుతున్నారే తప్ప బడా నాయకుల జోలికి పోవడం లేదని స్థానికంగా ప్రజల నుంచి భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు హైడ్రా పని తీరు అందరినీ భేష్ అనిపించినా హిమాయత్‌సాగర్ చెరువుకు చుట్టూ కొన్ని వందల ఎకరాల వరకు కబ్జాకు గురైందని గతంలోనే  పలువురు పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఇప్పుడు హైడ్రా రంగంలోకి రావడంతో అందరి చూపు బడా నాయకుల నిర్మాణాలపై పడింది. దీంతో పాటు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమాయత్‌సాగర్, ఓఆర్ఆర్ రోడ్డుకు సమీపంలో మాజీ మంత్రులు, ప్రస్తుతం రాష్ట్రంలో కీలక మంత్రులు, బడా వ్యాపారస్తుల కబంధ హస్తాల్లో నలిగిపోయింది. ఈ క్రమంలో హైడ్రా ఎలాంటి కార్యాచరణతో ఈ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటుందనే స్థానికంగా చర్చలు జరుగుతున్నాయి. నియమ నిబంధనలు సామాన్యులకే తప్ప బడా నాయకులకు ఉండదని కొందరు అనుకుంటుంటే ఎవరి నిర్మాణాలనైనా కూల్చివేస్తారంటూ మరికొందరు వాదనలు వినిపిస్తున్నారు. అయితే హైడ్రా మాత్రం ఏ స్టెప్ తీసుకుంటుందో ఎదురు చూడాలంటూ ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.

**వెంటనే చర్యలు తీసుకోవాలి – పర్యావరణవేత్తలు**

హిమాయత్‌సాగర్ చెరువు బఫర్ జోన్ ఎఫ్‌టీఎల్ మాట దేవుడు ఎరుగు. చెరువులోనే పెద్ద పెద్ద భవనాలను, ఫంక్షన్‌హాళ్లను నిర్మించారు. వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. ఇలానే వదిలేస్తే హిమాయత్‌సాగర్ చెరువు అంతరించిపోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

**ఎన్‌ఓసీలపై హైడ్రా విచారించాలి – ప్రజలు**

హిమాయత్‌సాగర్ చెరువు ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టేందుకు తమకు ఇరిగేషన్ శాఖ నుంచి ఎన్‌ఓసీలు ఉన్నాయని చెప్పి నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ ఎన్‌ఓసీలు ఎలా సాధించారనే అంశం పెద్ద ప్రశ్న. అయితే ఈ ఎన్‌ఓసీలపై విచారణ చేపట్టి అక్రమార్కులపై హైడ్రా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పు రాజ్యాంగ విరుద్ధం

### – బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21) : ఎస్సీ, ఎస్టీ వ ర్గీకరణపై ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ తీర్పుకు నిరసనగా ది రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి ఇచ్చిన బంద్‌కు బీఎస్పీ తరుపున సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలలో క్రిమిలేయర్ తీసుకురావాలనడం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. దేశంలోని మనువాద అగ్రకుల పార్టీలు అన్నీ వారి అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలని ఎస్సీ, ఎస్టీలను విభజించి బలహీన పరిచేందుకు కుట్ర జరుగుతుందని, కుట్రలో భాగమే ఈ క్రిమిలేయర్ ప్రస్తావన అని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధమైన సుప్రీం కోర్టు తీర్పుపై అప్పీలు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించడం సరికాదు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21) : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకించడం బీఎస్పీకి సరికాదని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ల వెంకటేశ్ అన్నారు. బుధవారం వర్గీకరణకు వ్యతిరేకిస్తూ నిరసనగా కొన్ని కుల సంఘాలు ఇచ్చిన భారత్ బంద్‌కు బీఎస్పీ మద్దతు ఇవ్వడం సుప్రీం కోర్టు తీర్పును దిక్కరించడమేనని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణతో అన్ని ఉప కులాలకు సమన్యాయం జరుగుతుందని, వర్గీకరణ వల్ల ఎవరికీ నష్టం జరగదని ఆయన పేర్కొన్నారు. కొన్ని కుల సంఘాలు వారి సొంత రాజకీయ ప్రయోజనాల కోసం వర్గీకరణపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పని చేసే పార్టీ బీఎస్పీ అని ఎస్సీ సామాజిక వర్గంలోని ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### చేవెళ్ల ఇన్స్‌పెక్టర్ భూపాల్ శ్రీధర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21)ః యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చేవెళ్ల ఇన్స్‌ట్రక్టర్ భూపాల్ శ్రీధర్ అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో శ్రీచైతన్య కళాశాలలో డ్రగ్స్ నియంత్రణపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల నాడీ వ్యవస్థపై ప్రభావం పడి దుష్ప్రభావాలు ఉంటాయన్నారు. మాదక ద్రవ్యాల అలవాటు వ్యసనంగా మారుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై ప్రదీప్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## పద్మావతి కన్వెన్షన్‌ను ప్రారంభించిన మాజీ ఎంపీ, ఎమ్మెల్యే



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21)ః రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి నిర్మించిన పద్మవతి కన్వెన్షన్ ఏసీ హాల్‌ను బుధవారం చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు. 1600 మందికి సరిపోయే సామర్థ్యం కలిగిన సెంట్రల్ ఏసీ హాల్, పార్కింగ్, 20 ఏసీ గెస్ట్ రూం ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు కృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం మాజీ ఎంపీ, ఎమ్మెల్యేలను శాలువాలతో సత్కారించి జ్ఞాపికలను అందజేశారు. ఈసందర్భంగా మాజీ ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వ్యాపార రంగాల్లో రాణించాలని, పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

# గ్రామలలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● అదనపు కలెక్టర్ సుధీర్



యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 21)ః మండలం పరిధిలోని సంగాయిపల్లి తండాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద జరుగుతున్న వివిధ పనులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకునేందుకు గాను జ్వరాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. గ్రామలలో మురుగు కాలువల నిర్మాణం, అంగన్వాడి కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేపడుతున్న పనులు అసంపూర్తిగా ఉండకుండా చేపట్టాలని ఆయన అధికారుల సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన గ్రామంలో జ్వరాల గుర్తింపు సర్వే నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వర్షాభావ కారణాలవల్ల గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిలువలు గుర్తించడం తద్వారా దోమలు అధిక సంఖ్యలో ఉత్పత్తి అవడం ద్వారా అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొనేలా వారికి తెలియజెప్పాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల్లో ఎలాంటి అనారోగ్య సమ స్యలు కనిపించిన వెంటనే స్థానిక ఆస్పత్రికి తీసుకురావాలని తల్లిదండ్రులకు సూచించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో తప్పనిసరిగా రెండు టాయిలెట్లు ఉండే విధంగా నిర్మాణాలు చేపట్టాలని ఆయన ఎంపీడీవోకు సూచించారు. అంగన్వాడీలలో చేపడుతున్న పనుల్లో భాగంగా పెయింటింగు, లైట్లు, ఫ్యానులు, బోర్డు సౌకర్యాలను కచ్చితంగా కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన మురుగు కాలువలను పరిశీలించి, ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుష్పలీల వైద్యాధికారులు ఆశ కార్యకర్తలు వివిధ అధికారులు పాల్గొన్నారు.

# తన అకౌంట్‌లో జమా అయిన రుణమాఫీ డబ్బులు ప్రభుత్వానికి వాపస్

● అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు21)ః ప్రభుత్వం నుంచి తన అకౌంట్ లో జమా అయిన రుణ మాఫీ డబ్బులను ప్రభుత్వానికి తిరిగి చెల్లిస్తున్నట్లు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం మీడియా తో తెలిపారు. తన అకౌంట్ లో జమ అయిన లక్షా యాభై వేల రూపాయలను వాపస్ తీసుకుని ప్రభుత్వానికి పంపాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు తెలిపినట్లు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని రాద్ధాంతం చేయాల్సిన అవసరం లేదన్నారు.

# డాక్టర్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● వైద్యుల బృందానికి ఎంపీ ఈటెల రాజేందర్ హామీ



ఎంపి ఈటెలకు వినతి పత్రం అందజేస్తున్న డాక్టర్లు

శామిర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 21)ః కలకత్తా డాక్టర్ ఘటనపై పార్లమెంట్‌లో మీ వాయిస్ వినిపించి న్యాయం జరిగేలా చూడాలని, డాక్టర్స్ మీద దాడులు జరగకుండా కఠిన చట్టాలు అమలు చేసేలా మీ వంతు ప్రయత్నం చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ను మేడ్చల్ జిల్లా డాక్టర్స్ బృందం కోరారు. బుధవారం శామిర్ పేటలోని ఈటెల నివాసంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మేడ్చల్ డాక్టర్స్ బృందం ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కలకత్తా డాక్టర్ ఘటన వెనుక ఉన్న కారణాలు బయటకు రాకుండా చేస్తున్నట్లు అనిపిస్తోందని, దీనిపై పార్లమెంట్‌లో మీ వాయిస్ వినిపించి, న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అలాగే డాక్టర్స్ మీద దాడులు ఆపేలా చూడాలని, దాడులు జరగకుండా, హాస్పిటల్‌లో సెక్యూరిటీ పెంచేలా కఠిన చట్టాలు తీసుకొని రావాలని, వాటిని అన్ని రాష్ట్రాలు అమలు చేసేలా ఒత్తిడి తీసుకురావడానికి మీవంతు ప్రయత్నం చేయాలని డాక్టర్స్ ఈటెలతో విన్నవించుకున్నారు. అంతేగాక కలకత్తా ఘటన తరువాత మహిళా డాక్టర్స్‌లో ఒక విధమైన భయం మొదలైందని, దీనిని పోగొట్టాల్సిన బాధ్యత మనందరిమీద ఉందని తెలిపారు. హాస్పిటల్ మీద డాక్టర్స్ మీద దాడి జరిగితే అంతిమంగా నష్టం జరిగేది పేదరోగులకు మాత్రమేనని, మీలాంటి నాయకులు ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాలని డాక్టర్స్ బృందం సూచించారు. మహిళలుగా మేము కూడా 36 గంటల పాటు డ్యూటీ చేస్తున్నామని, అయినా హాస్పిటల్లో సరైన టాయిలెట్స్, విశ్రాంతి తీసుకునే సదుపాయాలు, రక్షణ లేవని మహిళా డాక్టర్స్ ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. కలకత్తా ఘటన తీవ్రంగా కలిచివేసిందని, ఈ ఘటనపై దేశమంతా ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పేదలకు ప్రభుత్వ ఆసుపత్రులే దిక్కని చెబుతూ.. సమాజంలో ఉన్న ఆందోళనలకు రాజకీయ నాయకులు ఫెయిల్ అవ్వడమే కారణమని స్పష్టం చేశారు. ఇక మీ సమస్యలు అన్నింటిపై నాకు సంపూర్ణ అవగాహన ఉందని తెలుపుతూ.. ఖచ్చితంగా వాటిని తీర్చడానికి నా వంతు కృషి చేస్తానని ఈటెల హామీ ఇచ్చారు.

# పాల వ్యాపారి పి.రాంబాబుకు 2.5లక్షల ఎల్‌ఓసిని అందజేసిన వడ్ల నందు



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 21)ః వికారాబాద్ నియోజకవర్గం ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల యాదయ్య కొడుకు అనారోగ్యంతో భాదపడుతున్న పి. రాంబాబు కు వైద్య సేవల నిమిత్తం ఎల్‌ఓసిని వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు అందజేశారు.

# ఈ నెల 24న పరీక్ష పత్రాల వేలం

● డి.ఈ.ఓ. ఐ విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 21)ః మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు సంబంధించిన 10వ తరగతి, మార్చి, జూన్ 2022-23 ప్రభుత్వ పరీక్ష పత్రాలు ఫస్ట్, సెకండ్ సెట్ పత్రాలు వేలం వేస్తున్నట్టు జిల్లా విద్యా శాఖ అధికారిణి ఐ. విజయ కుమారి తెలిపారు. మంగళవారం ఆమె ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, ఈ పరీక్ష పత్రాలు వేలంలో పాల్గొన దలచిన జిల్లాలోని రద్దీ వ్యాపారులు రూ.10,000 లు జిల్లా విద్యా శాఖాధికారి, మేడ్చల్-మల్కాజిగిరి పేరున డిమాండ్ డ్రాఫ్టు తీసి, వారి వారి రేట్ల వివరాలతో పాటు సీల్డ్ కోటేషను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఈ నెల 24 ఉదయం 11 గంటల నుండి సాయంత్ర 3 గంటలలోపు సమర్పించాలని ఆమె కోరారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు టెండర్స్ ఓపెన్ చేయనున్నట్లు కూడా డి.ఈ. ఓ. విజయ కుమారి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడి అంత్యక్రియలలో పాల్గొన్న ఎమ్మెల్యేలు




పార్తివ దేహానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

పరిగి రూరల్ న్యూస్ (ఆగస్టు 21)ః పరిగి మండలం చిట్యాల గ్రామ వాసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్రి గారి నారాయణరెడ్డి పార్థివ దేహానికి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి నివాళులర్పించారు. ఆయనతో పాటు తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కావలి హనుమంతు , పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం రెడ్డి , అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పరిగి మండలంలో కాంగ్రెస్ పార్టీ మంచి సీనియర్ నాయకున్ని కోల్పోయిందని నారాయణరెడ్డి గతంలో మండల అధ్యక్షులుగా, సిసి ఉపాధ్యక్షులుగా ఎన్నో పదవులు చేసి కాంగ్రెస్ పార్టీకి తన వంతు కష్టపడి పరిగి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు గొప్ప సహకారాన్ని తన వంతు సహాయ సహకారాలను సమాజానికి తను చేసిన సేవలను ఎన్నటికీ మరువనివని చిట్యాల గ్రామంలో ఒక పెద్ద దిక్కును కోల్పోయి గ్రామస్తులు ఎంతో బాధలో ఉన్నారని ఆయన తెలిపారు ఈ అంతిమయాత్రలో పరిగి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు దోమ మండల కేంద్రంలో ధర్నా

● బిఆర్ఎస్ పార్టీ దోమ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్



గోపాల్ గౌడ్

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21)ః రుణమాఫీ అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ దోమ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్‌అన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలనీ డిమాండ్ చేస్తూ నేడు దోమ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ దోమ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్ తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో దోమ మండల కేంద్రంలోని ఉదయం 9:30 గంటలకు మండలంలో పార్టీ శ్రేణులు, పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, రైతు సమితి అధ్యక్షులు, సభ్యులు, డైరెక్టర్లు, వివిధ హోదాలలో ప్రజాప్రతి నిధులు, రైతులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లోన్ తీసుకొని రుణమాఫీ కానీ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమన్ని విజయవంతం చేయాలనీ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్ తెలిపారు.



పేద కుటుంబంకు ఆర్థిక సహాయం చేస్తున్న రమేశ్‌గుప్త.

అనారోగ్యంతో మృతిచెందిన కీసర నందిని కాలనీకి చెందిన పురాణం శ్రీధర్ కుటుంబానికి కీసర మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ నాయకుడు బెలిదె రమేష్ గుప్త 5వేల ఆర్థిక సహాయం చేశారు. బుధవారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించిన రమేశ్‌గుప్త ఆతని మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ నగదు అంత్యక్రియలకు వాడుకోవాలన్నారు.... కీసర, మేజర్‌న్యూస్ః

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా హిమాయత్ సాగర్ బఫర్ జోన్

▶▶ హిమాత్ సాగర్ బఫర్ పరిధిలో హైడ్రా చర్యలు తీసుకుంటుందా ? ▶▶ 111జీఓకి విరుద్ధంగా కొత్వాల్వాగూడ హిమాయత్ సాగర్ బఫర్‌లో అక్రమ నిర్మాణాలు ▶▶ మున్సిపల్, రె వెన్యూ, హైదరాబాద్ మెట్రో వాటర్ సివరేజ్ బోర్డు అధికారుల సీతకన్ను





శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21) : అధికారుల అండదండ రాజకీయ పలుకుబడి వుంటే ఏదైనా సాధ్యమే అన్న రీతిగా కొనసాగుతుంది శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్‌గూడ–హిమాయత్ సాగర్ బఫర్ జోన్ పరిస్థితి. బడా రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, అక్రమ కబ్జాదారులు కుమ్మకై హియాత్ సాగర్ పరివాహాక ప్రాంతం బఫర్ జోన్, సహజ జల వనరులు చెపట్టి అక్రమ కబ్జాల వల్ల అక్రమ నిర్మాణాల వల్ల సాగర్ కల కోల్పోయి అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారి హియత్ సాగర్ మనుగడనే ప్రశ్నార్ధకంగా మారిపోయింది. అత్యంత కరీదైన కోత్వల్‌గూడ క్రశర్ మీఫన్లుకు కేరాఫ్ అడ్రస్‌గా వుండేది ఎందరికో ఉపాది దొరికేది. ఔటర్ రింగురోడ్డు పుణ్యమాఅని క్రశర్లను తొలగించి ఇక్కడ అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. హియాత్ సాగర్ ఎఫ్‌టీఎస్, బఫర్ జోన్, ప్రభూత్వ భూములను అక్రమార్కులు ఆక్రమించి ఫాంహౌజ్‌లుగా, విల్లాలుగా, గెస్టహౌజ్‌లుగా, ఫంక్షన్ హాళులగా, కన్వేంషన్ సెంటర్‌లుగా ఇతరతాత్ర వ్యాపార కేంద్రాలుగా 111జీఓకి విరుద్ధంగా నిర్మాణాలు చేడుతున్నారు. కొత్వాలుగూడెన్నమ్మ హోటల్ మెదలుకుని హియాత్ సాగర్ ప్రాంతం మొత్తం రాత్రిళ్లు ఈ ప్రాంతంలో వివాదాస్పంగా వున్న భూముల్లో కొందరు ప్రహరీలు నిర్మాణం చేపట్టి అందులో బడా నిర్మాణాలు చేపడుతు... సాగర్ ప్రాంతాన్నిర మట్టితో నింపి ఆక్రమించు కుంటున్నారు. 111జీఓ పరిధిలో వున్న రక్షించడంలో ఫైనింగు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లైయ్ సివరేజ్ బోర్డు, మున్సిపల్, రెవెన్యూ అధజకారులు విఫలమయ్యారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతు సీతకన్ను ధోరణి ప్రదర్శించడం సోచనీయం. ఇదే అదునుగా రోజురోజుకు సాగర్ ప్రాంతలో కొత్త నిర్మాణాలు జోరందుకున్నాయి. హిమాయత్ సాగర్ పరిసర ప్రాంతాల్లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మించిన నిర్మాణాలు పాలకుల చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తుంది. చెరువుల్లో అక్రమంగా నిర్మాణలపై చర్యలు తీసుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో హైడ్రా



ప్రత్యేక కమిటీ చర్యలకు దిగింది. దీనిలో బాఘంగా రాజేంద్రనగర్ నియోజక వర్గ పరిధిలోని గండిపేట్, మనికొండ తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతుంది అందుకని శంషాబాద్ పరిసర ప్రాంతంకూడ హైడ్రా పరిధిలోనే వున్నందున ఇక్కడకూడ హైడ్రా తమ చర్యలు తీసుకుంటుందా లేదా అని ప్రజల్లో వున్న కోటి రూపాయల ప్రశ్న? హైడ్రా పనితీరుపై మాజీ ఎమ్మేల్యే టీటీడీపీ అధ్యక్షులు బక్కని నర్సింహులు ఇలా స్పందించారు. హైడ్రా పనితీరు బాగుంది అందరి పట్ల సమ న్యాయంతో పనిచేస్తే అనుకున్నది సాధించి హైదరాబాద్ చెరువులు అక్రమార్కుల చెర నుండి విముక్తి పొందుతాయన్నారు. అయితే వీరికి అనుమతులిచ్చిన హెచ్‌ఎండీఏ అధికారు, తదితర మున్సిపల్ అధికారులపై కటినంగా చర్లు తీసుకోవాలని సూచించారు. హైడ్రా పనితీరులో న,ష్టపోయిన సామాన్యులకు ఆయా కంపెనీల నుండి నష్ట పరిహారం ఇప్పించి బాదితులను ఆదుకోవాలని బక్కని నర్సింహులు ప్రభూత్వానికి సూచించారు.

# నేడు చేవెళ్లకు కేటీఆర్ రాక – చేవెళ్లలో రైతు నిరసన దీక్ష

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21)ః రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి డిమాండ్ చేశారు. చేవెళ్లలో నేడు రైతు నిరసన ధీక్ష చేపడుతున్న సందర్భంగా బుధవారం చేవెళ్లలోని శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలోని స్థలాన్ని ఎమ్మెల్సీ శంభీపూరి రాజుతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..... బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ పాలనలో గత 8నెలల నుంచి రైతులు ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారన్నారు. రైతులకు రుణవిముక్తి చేస్తామని చెప్పి ఓట్లు దండుకున్నారని మండిపడ్డారు. వంద రోజుల్లో, మూడు నెలల్లో పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆగస్టు 15న విడతల వారిగా రుణమాఫీ చేస్తానని చెప్పారని, ఇప్పటికి 30శాతం మంది రైతులకే రుణమాఫీ జరిగిందని విమర్శించారు. రైతులకు న్యాయం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోని రైతులందరికి ఏకకాలంలో రుణమాఫీ చేయాలంటూ నేడు చేవెళ్ల పట్టణ కేంద్రంలో రైతు నిరసన దీక్ష చేపడుతున్నట్లు ఈకార్యక్రమానికి బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని రైతులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం



చేయాలని కోరారు. ఈసమావేశంలో నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు, మాజీ జడ్పీటీసీ కొంపల్లి అనంత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ నర్సింలు, మాజీ సర్పంచ్ సురేందర్, నాయకులు నారాయణ, రామాగౌడ్, ఎల్లయ్య, రాంప్రసాద్, దండుసత్తి, గుడుపల్లి చంద్రశేఖర్, మహేందర్, వెంకటేశ్, మాణిక్యరెడ్డి, చందు తదితరులు ఉన్నారు.

# వైభవంగా ప్రారంభమైన కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

★ఆలయకమిటి ఛైర్మన్ మొక్తాల బాలమణి వెంకటయ్య, నిర్వాహకుల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు

★పాల్గొన్న మాజీ ఎంపిపి తల్లోజు లలితవెంకటయ్య, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు పాపిశెట్టి రాము, భక్తులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 21):ఆమనగల్లు పట్టణసమీపంలోని సురసముద్రం చెరువుకట్టపై ఉన్న కట్ట మైసమ్మ ఆలయంలో బుధవారం వగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 23వరకు కొనసాగే ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటి ఛైర్మన్ మొక్తాల బాలమణివెంకటయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు, ఉత్సవ నిర్వాహకుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ఆమనగల్లు మాజీ ఎంపిపి తల్లోజు లలిత వెంకటయ్య, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు పాపిశెట్టి రాము, వాసవీ వనితాక్లబ్ నాయకురాలు పాపిశెట్టి శ్వేత, ముదిరాజ్ సంఘం నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఉదయం 11–30గంటలకు గణపతిపూజ, పుణ్యావాచన, పంచగవ్యప్రాశన ఋుద్విగ్వరణం, మధ్యాహ్నం 12–30గంటలకు కట్టమైసమ్మ దేవాలయం నుండి ప్రతిష్టానవగ్రహం గ్రామ దర్శనం, ఊరేగింపు, కోటమైసమ్మ , సీతలాదేవి (బొడ్రాయి) పోతురాజు దర్శించి కట్టమైసమ్మ ఆలయానికి చేరుట, సాయంత్రం 6–30గంటలకు సర్వతోభద్ర మంటపారాధన, యాగశాల ప్రవేశం, జలాధివాసం, రాత్రి 11–30 గంటలకు 101 కలషస్థాపన, రాత్రి 1–05 గంటలకు అష్టదక్పాలకులు, గ్రామదేవతలకు విశేష పూజల కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవాలకు హాజరైన మాజీ ఎంపిపి తల్లోజు లలిత వెంకటయ్య, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము, వనితాక్లబ్ నాయకురాలు పాపిశెట్టి శ్వేతలను ఆలయ కమిటి ఛైర్మన్ మొక్తాల బాలమణి వెంకటయ్య ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దారికట్ల బాలబ్రహ్మాచార్యులు, బసవేశ్వరశాస్త్రి, నాగరాజుశర్మ, ఆలయ నిర్వాహకులు, భక్తులు ఎంగలి రఘు, రాజు, చిన్న వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్‌గా ఊటు మహేందర్



కందుకూరు, మేజర్‌న్యూస్( ఆగస్టు 21): బీజేవైయం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్‌గా కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన ఊటు మహేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బీజేవైయం అధ్యక్షులు సేవేళ్ల మహేందర్ బీజేవైయం ప్రకటించారు. ఈసందర్భంగా బుధవారం రాష్ట్ర అధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఊటు మహేందర్ పత్రిక ప్రకటనలతో తెలుపుతూ .... నిరుపేద కుటుంబంలో జన్మించిన పాఠశాల, కళాశాల నుండి సేవా ధృక్పతంతో జాతీయ భావాలు ఇమిడాయని, సమాజంలో ప్రజలకు సేవా చేయాలనే సంకల్పంతో కళాశాల స్థాయిలో ఏబీవీపీలో ఫుల్ టైమర్‌గా బాధ్యతతో పాటు,తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని ఉద్యమ కార్యక్రమాలలో పాల్గొన్నాని తెలిపారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యుని రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, మండల బీజేపీ పార్టీ ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించానని పేర్కొన్నారు. స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటం పార్టీ గుర్తించి రాష్ట్ర కమిటీలో చోటు కల్పించడం సంతోషం ఉందన్నారు. రాష్ట్ర కమిటీలో చోటు కల్పించడం బాధ్యత మరింత పెరిగిందన్నారు. రాష్ట్రంలో బీజేపీ, బీజేవైయం ల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల సమస్యలపై పోరాడుతానని మహేందర్ తెలిపారు. ఇట్టి బాధ్యతను ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి, కేంద్ర హోం సహాయ శాఖమాత్యులు బండి సంజయ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పిహెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడుగా డేరంగుల ఈశ్వర్ ఎంపిక

- వికలాంగుల హక్కుల కోసం కృషి -గతంలో మాల్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గా సేవలు



యాచారం మేజర్ న్యూస్ ( ఆగస్టు 21): వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగ డేరంగుల ఈశ్వర్ ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య ప్రకటించినట్లు తెలిపారు. మంగళవారం మండల పరిధిలో మాల్ గ్రామానికి చెందిన డేరంగుల ఈశ్వర్ వికలాంగుల సంఘంలో మండల అధ్యక్ష పదవి బాధ్యతలు స్వీకరించి న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి మురళి (నా తిరుమల మెడికల్ హాల్ ప్రొఫెసర్ ) శాలువాతో సన్మాన కార్యక్రమం చేపట్టారు. గతంలో మాల్ గ్రామపంచాయతీకి వార్డు సభ్యుడుగా గ్రామ ప్రజలకు సేవలందించారు. మరిన్ని సేవలు వికలాంగు లకు సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన శ్యాంసుందర్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21) : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నూతన నిర్మాణాన్ని చేపట్టారు. ఈ దేవాలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మామిడి శ్యాంసుందర్ రెడ్డి రూ.50 వేలు విరాళాన్ని అంధజేశారు. మంగళవారం కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలోని శ్యాంసుందర్ రెడ్డి నివాసంలో ఆలయ నిర్మాణ కమిటీ నిర్వాహకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ నేపథ్యంలో ఆయన కమిటీ సభ్యులకు విరాళాన్ని అంధజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ఆయన అన్నారు. గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించడం ఎంతో సంతోషకరమని ఆయన తెలిపారు. అనంతరం ఆలయ నిర్మాణానికి సహకరించిన ఆయనకు కమిటీ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు కక్కునూరి వెంకటేశం గుప్త, తదితరులు పాల్గొన్నారు.

# 235 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం

● భూమి పూజ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



శంకుస్థాపనలో చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 21)ః వికారాబాద్ జిల్లాలో నిర్మించే ప్రభుత్వ వైద్య కళాశాల పనులకు రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వేదమంత్రోచన మధ్య శంఖుస్థాపన గావించి, భూమి పూజలో పాల్గొన్నారు. వైద్య కళాశాల నిర్మాణ నిమిత్తం 30 ఎకరాలలో నిర్మాణాలు చేపట్టేందుకు 235 కోట్ల రూపాయలతో వివిధ పనులు చేపట్టడం జరుగుతుంది. మంజూరు అయిన నిధులతో ప్రిన్సిపల్, ఆర్ఎంఓ, సూపరిండెంట్ క్వార్టర్లతో పాటు వసతి గృహాలను నిర్మించనున్నారు. ముందుగా కార్యక్రమ ప్రాంగణంలో శాసన సభాపతికి జిల్లా కలెక్టర్ పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్ పర్సన్ శంషాత్ బేగం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ వసంత నాయక్, ఇఇ శ్రీధర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ పద్మ, ఆర్డిఓ వాసు చంద్ర, తాసిల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటాం

● జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసు



సామాజిక తనిఖీ లో పాల్గొన్న అధికారులు



సామాజిక తనికి హాజరైన సిబ్బంది

కుల్కచర్ల మేజర్ న్యూస్ (ఆగష్టు21): సామాజిక తనిఖీల్లో అవకతవకలకు పల్పడ్డ వారిపై కఠిన చర్యలు ఉంటాయనిజిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీ శ్రీనివాసు అన్నారు. మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో14వ విడత సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందని ఇందులో 9.44 (9 కోట్ల 44 లక్షలు)ఉపాధి హామీపనులు నిర్వహించారు. ఈ పనులు పారదర్శకంగా చేశారు. సోషల్ ఆడిట్ సిబ్బంది గత 10 రోజులనుండి అన్ని గ్రామ పంచాయతీలలో తిరిగి ఉపాధి హామీల నిర్వహించినపనులనుతనిఖీ చేసుకోని చేశారు. సామాజిక తనిఖీసభలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ విషయాలనుచదివిఅధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సోషల్ ఆడిట్లో అక్రమాలకు పాల్పడ్డ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలోఏపీడి సరళ దేవి సొసైటీ చైర్మన్ కనకంమొగులయ్య, అంబుడ్ స్మెన్ రాములు,అసిస్టంట్ మేనేజర్ విజిలెన్స్భార్గవి, ఎంపీడీవోరామకృష్ణ,ఎంపిఓ,ఖరీం,మండల సామాజిక తనిఖీ బృందముఎస్ఆర్పిస్వామి,రవి , మండల డిఆర్పీలు,ఏపీవో వేంకటేశ్వర్ గౌడ్,ఈసీ చంద్రశేఖర్,మండలటెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీకార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులుపాల్గొన్నారు.

# రుణ మాఫీ చేయాలని అసెంబ్లీ సెగ్మెంట్, మండల కేంద్రాల్లో నేడు ధర్నాలు

● బి ఆర్ ఎస్ పార్టీ అగ్ర నేత కేటీఆర్ పిలుపు

● రైతులు భారీగా తరలి వచ్చే అవకాశం



తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 20)ః ప్రతి ఒక్క రైతుకు రుణ మాఫీ చేయాలి అని డిమాండ్ చేస్తూ నేడు బిఆర్ ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమానికి పిలుపు ఇచ్చారు. రాష్ట వ్యాప్తంగా అసెంబ్లీ సెగ్మెంట్ కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లో ఈ ధర్నా కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి ఇన కేటీఆర్ పిలుపు ఇచ్చారు కేటీఆర్ ఇచ్చిన పిలుపుతో ఆ పార్టీకి చెందిన నేతలు సిద్ధమయ్యారు. అరకొరగా రుణ మాఫీ కావడం ఇంకా దాదాపుగా నలబై శాతం మంది రైతులు రుణ మాఫీ పొందక తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ధర్నా కార్యక్రమానికి కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో రైతులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపుతో రైతులు భారీగా తరలి రావడానికి ఉండగా అధికార పార్టీ వారు ఎక్కడికి అక్కడనే చెక్ పెట్టేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు ఇందులో భాగంగానే రుణ మాఫీ కానీ వారు తమ పూర్తి వివరాలతో కూడిన పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్‌లు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ కేంద్రాల్లో ఇవ్వాలని సూచించారు. దీంతో ఎక్కడ చూసినా వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన కేంద్రాలు రైతులతో కిట కిట లాడుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ రుణ మాఫీ అయ్యే వరకు రైతులు భారీగా ఆందోళనలు చేయడానికి సిద్ధమవుతున్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల కోసం హెల్ప్ డెస్కులు

● అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 21)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో ల్యాండ్ రెగులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుదారులకు మార్గనిర్దేశం చేయడానికి కలెక్టరేట్లో ఎంఎస్ కార్యాలయాలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికా గుప్తా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల కోసం జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లో, మండల పరిషత్తు, మున్సిపాలిటి కార్యాలయాలలో కూడా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఏలాంటి సందేహాలు ఉన్న ఈ హెల్ప్ డెస్క్ లలో సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు అవసరమైన మేరకు డాక్యుమెంట్లు ఇవ్వని పక్షంలో ఇప్పుడు తీసుకుని ఎల్ఆర్ఎస్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆప్ (యాప్) లో అప్లోడ్ చేయాలన్నారు. అవసరమైన మేరకు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## పొరపాటున స్పీకర్ అకౌంట్‌లో రుణమాఫి డబ్బులు జమ

● జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



ఎడిఓ గోపాల్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21)ః వికారాబాద్ జిల్లాలో రాష్ట శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ బ్యాంకు ఖాతా నెంబర్‌కు రైతు రుణమాఫీ పథకం క్రింద 1,50,863 రూపాయలు పొరపాటున జమ చేయబడినవని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.డి సి సి బి బ్యాంకు, తాండూర్, వారి టెక్నికల్ సమస్య వలన ఈ అమౌంట్ గడ్డం ప్రసాద్ కుమార్ బ్యాంకు ఖాతాలోకి జమ అయినది. ఈ విషయంపై స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు స్పందిస్తూ నా బ్యాంకు అకౌంట్ కు పొరపాటున వచ్చిన రూపాయలను తిరిగి అదే బ్యాంక్ ద్వారా ప్రభుత్వానికి వాపసు చేస్తునట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## సీఎం సహాయనిధి నిరు పేదలకు వరం

● ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 21) : పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి ఎంతో తోడ్పాటునందిస్తుందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామానికి చెందిన కోట్ల సత్తయ్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మరణించగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.30 వేల చెక్కును సత్తయ్య కుమారుడు కోట్ల కాంతుకు మాజీ వార్డు సభ్యుడు యరుకల దుర్గరాజు గౌడ్, నాయకులు కోళ్ళ యాదగిలతో కలసి బుధవారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధితో ఎంతో మందికి మెరుగైన వైద్య సేవలు పొందడానికి దోహదపడుతుందని అన్నారు.

## రేపు జాబ్ మేళా

● జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుల్ సుభాన్

రేపు ఉదయము 10:30గం.లకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుల్ సుభాన్ తెలిపారు. ఉద్యోగాల సంఖ్య సుమారు 100 (అబ్బాయిలు మాత్రమే) ఫ్లిప్ కార్ట్‌లో ఎస్ఎస్సి అండ్ ఆపై వారు అర్హులని తెలిపారు. హైదరాబాద్లోని డెలివరీ ఎగ్జిక్యూటివ్స్ గా ప్రఖ్యాత ప్రైవేటు పరిశ్రమల యజమాన్యము వారు తమ పరిశ్రమలకు అవసరమగు సిబందిని ఈ జాబ్ మేళ ద్వారా ఎన్నుకుంటారన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు శ్రీ మియా సాబ్ 9676047444 నందు సంప్రదించవచ్చునని తెలిపారు.

## దళితులను విభజించు పాలించు ధోరణిని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలి

★మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాదే యాదగిరి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 21): దళితులను విభజించు పాలించు దోరణిని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాదే యాదగిరి హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ అంశపై కేంద్ర ప్రభుత్వ తీరుపై 'భారత్ బంద్'లో భాగంగా బుధవారం విద్యా సంస్థల బంద్ నిర్వహించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...341 ఆర్టికల్, జనగణన, ఆర్థిక, ఉద్యోగ అంశాలలో స్పష్టమైన వివరణ ఇవ్వకుండా దళితులలో విభజన పేరుతో అలజడి సృష్టిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును మార్చుకోవాలని, ఎస్సీ వర్గీకరణ అంశం వెనక్కు తీసుకోవాలి లేనిచో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల నాయకులు పెరుమల్ల శేఖర్, గాదే కుమార్, సంగెం యాదయ్య, కొలుకుల పాండు, సీహెచ్.దయాకర్, సంగం సాయికుమార్, కాకర్ల ప్రభాకర్, పాశం శ్రీనివాస్, సాతరి సిద్దు, సాతిరి వినోద్ కుమార్, మండల ఆనంద్, గడ్డం రమేష్, బి.రాజు, తిరగుమల్ల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్లకు అప్పగించి మధ్యాహ్న భోజన కార్మికులకు అన్యాయం చేయవద్దు



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21): 22 ఏళ్లుగా ప్రభుత్వం అందించే చాలిచాలని ఖర్చులతో పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని, కాంట్రాక్టర్లకు అప్పగించి మధ్యాహ్న భోజన కార్మికుల పొట్ట కొట్టవద్దని మండల సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం చలో హైద్రాబాద్‌కు బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో బయలు దేరారు. బాల్‌రాజ్ మాట్లాడుతూ... కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ లో హరేరామ హరేకృష్ణ సంస్థతో సంప్రదింపులు జరపడం మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టకొట్టమే అన్నారు. నెలనెల బిల్లులు రాకపోయిన వ్యయప్రాయాసాలతో పాఠశాలలోని విద్యార్థులకు వంటి చేసి పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం కళ్లు తెరిచి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ప్రభావతి, అశ్విని, అండాలు, లక్ష్మమ్మ, మహమద్,స్వప్న, సుగుణమ్మ, యాదమ్మ, లక్ష్మీదేవి, రాములమ్మ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై పునరాలోచించాలి

– ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహేష్ మాల



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21) : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై పునరాలోచించాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహేష్ మాల అన్నారు. ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో మంగళవారం భారత్ బంద్‌ను చేపట్టారు. బంద్‌లో భాగంగా మాల మహానాడు నాయకులు స్థానిక బస్టాండ్ ఆవరణలో బస్సులు బయటకు రాకుండా వర్గీకరణను వ్యతిరేకిస్తూ దర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా పలు పాఠశాల, కళాశాలలను మూసివేయించారు. ఈ సందర్భంగా మహేష్ మాల మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణతో ఉప కులాలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం, ఎస్సీల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఎస్సీ వర్గీకరణ ఉందని అన్నారు. వెనుకబాటుకు గురైన మాలలు, ఉప కులాల ఉపాధి అవకాశాలను దెబ్బతీసేలా వర్గీకరణ ఉండడం బాధాకరమని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ తీర్పును సుప్రీం కోర్టు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అంధజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు సవాల వినోద్, రామ్‌చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ కాలనీలో సమస్యలు తీర్చండి

★ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి విన్నపం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 21):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో గల సమస్యలను తీర్చాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కోరారు జల్ పల్లి మున్సిపాలిటీ 18 వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు గుండు నర్సింగ్.మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో గల సమస్యలను వివరించారు నర్సింగ్.ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే శ్రీరామ కాలనీలో గల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు.

## కలకత్తా జూనియర్ డా. ఘోర కలికికి న్యాయం చేయ్యాలి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21) : ఇటీవల కలకత్తాలో జూనియర్ డాక్టరుపై పాశవికంగా జరిగిన ఘటనపై ప్రభూత్వం ప్రత్యేక చోరవతో న్యాయం జరిపించాలని శంషాబాద్ మండల ప్రైవేటు పాఠశాలల సంఘం ఆద్వర్యంలో విధ్యార్ధులు శంషాబాద్ పట్టణంలో 44వ నెంబరు జాతీయ రహదారి మీదుగా భారీ ర్యాలీని నిర్మహజంచారు. కలకలత్తా వుదంతానికి పాల్పడిన వారిని వురిశిక్ష వేయ్యాలని విధ్యార్ధులు నినాదాలు చే శారు. దేశంలో బాలికలకు రక్షణలేకుండా పోయింది మాకు ప్రత్యేకమైన చ ట్టాలు రూపొందించి మహిళలలకు బాలికలకు ప్రభూత్వాలు రక్షణ కల్పించాలన్నారు. లేదంటే దేశవ్యాప్త ఉధ్యమం తప్పదని ప్రభూత్వాలకు హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంపీఎస్ఏ అధ్యక్షులు బి.రాజేశ్, చైర్మన్ ఎం.దేవేందర్, జనరల్ సెకరెటరీ శ్రీధర్ రెడ్డి, నిరంజన్ ట్రెజరర్ వివిదత పాఠశాలల విధ్యార్ధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ చేవెళ్ల నగర అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీశైలం, మహిపాల్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21)ః అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ చేవెళ్ల చైతన్య కళాశాలలో జరిగిన సమావేశాల్లో చేవెళ్ల నగర అధ్యక్షులుగా శ్రీశైలం, నగర కార్యదర్శిగా మహిపాల్ ఎన్నికయ్యారు. ఎన్నికైనట్లు శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాశ్ ఎన్నికైన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ అవకాశం కల్పించిన వారందరికి పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. నిరంతరం విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని విద్యార్థులకు ఆపద వస్తే ఊరుకునేది లేదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మహేష్ నగరంలో వివిధ బాధ్యతలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్థి నాయకులు తదితరులు ఉన్నారు.

## హోటళ్లు, రెస్టారెంట్‌లో పరిశుభ్రత పాటించాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21)ః హోటళ్లు, రెస్టారెంట్‌లలో తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో హోటల్ నిర్వాహకుతో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడి,పొడి చెత్తను వేరువేరుగా నిల్వ చేసి పంచాయతీ కార్మికులకు అందజేయాలన్నారు. ఇక మీదట తరచూ తనిఖీలు నిర్వహిస్తామని, పరిశుభ్రత పాటించకపోతే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో హిమబిందు, ఇన్స్పెక్టర్ భూపాల్‌శ్రీధర్, ఎంపీవో విఠలేశ్వర్, గ్రామ కార్యదర్శి రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## పంటలను ముంచుతున్న పరిశ్రమ కాలుష్యం

శ్యామ్ గోదావరి పరిశ్రమపై రైతుల ఫిర్యాదు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఆగస్టు 21 ) : వరి పంట పూర్తిగా శ్యామ్ గోదావరి స్మెల్టర్స్ పరిశ్రమ వదులుతున్న కాలుష్యంతో తెగళ్ళు బారిన పడుతుందని చుట్టు ప్రక్కల రైతులు వెంకటయ్య. జగదీశ్వర్, కోతి వెంకటయ్య, తిరుపతయ్యలతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణరెడ్డి, లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటి చైర్మన్‌లు ఆరోపించారు. పరిశ్రమ యజమాన్యం రైతులు ఆరునెలలు కష్టపడి పండిస్తున్న పంటకు పొగకాలుష్యంతో నష్టపోతుంటే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ చుట్టుప్రక్కల వ్యవసాయ పొలాలలోని పది ఎకరాల వరి పంటను సాగుచేయగా పంట ఎండిపోవడంతో కొందుర్గు వ్యవసాయ కార్యాలయానికి తీసుకవచ్చి రైతులు నిరసన తెలిపారు. ఇలాగైతే లక్ష రూపాయల పెట్టుబడితో సాగుచేసిన వరి పంటను కాలుష్యం పాలు అవుతుందని వ్యవసాయ అధికారులు పట్టించుకోవాలని ఆయన కోరారు. వ్యవసాయం అధికారి ఏడిఏ రాజరత్నంను ఫోన్లో పరిశ్రమ కాలుష్యంతో ఏర్పడుతున్న నష్టాన్ని గురించి మాట్లాడారు. పరిశ్రమ నిర్వహకులు కేవలం ఒత్తిడి తీసుకవచ్చే వారిని ఏదోవిధంగా కారణాలు చెప్తూ కానుకలు అందజేస్తూ కాలం గడుపుతూ వస్తున్నారే తప్ప రైతులకు నష్ట పరిహారం చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. వెంటనే పరిశ్రమ యజమాన్యం స్పందించకపోతే భారీ ఎత్తున రైతులతో పాటు పరిశ్రమ ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సివస్తుందని ఆయన హెచ్చరించారు. రైతుల పక్షాన ఈ పోరాటంలో ముందుంటామని ఆయన సూచించారు.

## బిజెపి ఓబిసి మోర్చాకు మండల ఉపాధ్యక్షుడి రాజీనామా



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21): భారతీయ జనతాపార్టీ ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న మాడ్గుల మండలం అందుగుల గ్రామానికి చెందిన కామాజి రవి బిజెపి క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. గత 10యేండ్ల కాలంగా పార్టీ బలోపేతానికి కృషిచేసిన తాను అనివార్య కారణాల వల్ల బీజెపిని వీడుతున్నట్లు చెప్పారు. బిజెపిలో తనకు దశాబ్ద కాలంగా సహకరించిన జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి జిల్లా, మండల నాయకులకు రవి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి

- కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పామేన భీం భరత్



షాబాద్ మండలం ఎట్లా ఎర్రవల్లి గ్రామానికి చెందిన బోడ నవీన్ కుమార్ స్వతహాగా నాగర్ గూడ లో వెల్నెస్ క్లబ్ ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ వెల్నెస్ సెంటర్ ని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ పామేన భీం భరత్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేనా భీం భరత్ మాట్లాడుతూ యువకులు తల్లిదండ్రుల పైన ఆధారపడి పని చేయకుండా ఉండడం కంటే సొంతంగా వ్యాపారాలు చేసుకోవడం ఉత్తమం అని అన్నారు. ఇలాంటి యువత స్వయంకృషితో ఎదగడం గొప్ప విషయమని నవీన్ కుమార్ ని అభినందించారు. వెల్నెస్ సెంటర్ లోని న్యూట్రిషన్ ప్రొడక్ట్స్ తో మనుషులు ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21) : ట్రైనీ ఎస్సైలను కలిసేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డీజీపీకి పూలమొక్కను అందించి శాలువాతో సత్కరించారు.

# ఈనెల 20 నుండి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 21)ః జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, వచ్చే జనవరి 6వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. బుధ వారము రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, జిల్లాఅదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈనెల 20 నుండి నిర్వహించబోయే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్షించి పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వివరిస్తూ.... ఈనెల 20 నుండి వచ్చే అక్టోబరు 18 వరకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఇంటింటా సర్వేతో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి పరిశీలించి కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పు, తప్పులు సవరణ వంటి పనులు నిర్వహించడం జరుగుతుందని, ఒకే చిరునామాపై ఎక్కువ ఓట్లు వంటి అంశాలపై ప్రతేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే అక్టోబరు 29 న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. వీటిపై సవరణలు, అభ్యంతరాలకు నవంబరు 28 వరకు స్వీకరిస్తారని, డిసెంబరు 24 లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే జనవరి 6వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఇంటింటి సర్వే చాలా ముఖ్యమని, ఇ.ఆర్.ఓ., ఎఇఆర్, సూపర్వైజర్ల పర్యవేక్షణలో బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటి సర్వే చేపడతారని, ఇందుకోసం నియోజక వర్గ స్థాయిలో మాస్టర్ ట్రైనర్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, బూత్ లెవల్ ఆఫీసర్ వద్ద ఎలక్టోరల్ జాబితా, పోలింగ్ స్టేషన్ మ్యాప్, విఐపి ఓటర్ల వివరాలు ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బూత్ లెవల్ ఆఫీసర్లు తమ ఉన్న బి.ఎల్.ఓ. యాప్ లో ఓటర్ల వివరాలను నమోదు చేయడం జరుగుతుందని తెలియచేస్తూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు నమోదు కోసం 18 సంవత్సరాలు నిండబోయే యువత వివరాలను బూత్ లెవల్ అధికారుల ద్వారా ముందుగానే సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా స్తా యి, అసెంబ్లీ స్తా యి, మాస్టర్ ట్రైనర్స్ , ఎనికల విభాగము సుపరింతెన్డేంట్ నేమత్ అలీ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కీసర 108 వాహనం ఆకస్మిక తనిఖీ

● ప్రతి ఫోన్ కాల్కు రోగులకు అందుబాటులో ఉండాలని సూచనలు చేసిన జిల్లా అధికారులు

కీసర,మేజర్న్యూస్ః కీసర ప్రథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న 108 వాహనాన్ని మెడ్చల్ జిల్లా 108 అధికారులు ఆకస్మిక తనిఖీలు జరిపారు. కీసర 108 వాహనం ద్వార మండల పరిధిలోని ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినా, 108 కాల్ చేసే ప్రజలకు సకాలంలో సరైన వైద్య సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు. అంబులెన్స్ లో ఉన్న మెడికల్ పరికరాల పని తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ఇచ్చే మందులు అన్ని అంబులెన్స్లో అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలని 108 సిబ్బందికి జిల్లా అధికారులు సూచనలు చేశారు. రికార్డు నమోదు ప్రక్రియ విషయంలో కీసర ఈఎంటి, సిబ్బంది పనితీరుపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో మేడ్చల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్, జిల్లా సమన్వయ కర్త విజేందర్, కీసర 108 సిబ్బంది, ఈ.ఎమ్.టి కుమార్, రవి, పైలట్. రాంబాబు, సాయికిరణ్ పాల్గొన్నారు.



**108**వాహనం రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా అధికారుల బృందం.

# కార్మికులపై అధికారుల వేధింపులు సరికాదు

● గ్రామపంచాయతి నుండి చేసిన కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలి ● నాగారం మున్సిపల్ కార్యాలయం ముందు మద్దూర్ సంఘ్ కార్మికుల డిమాండ్



నాగారం మున్సిపల్ కార్యాలయం ముందు దర్నాకు దిగిన కార్మికులు.

కీసర,మేజర్న్యూస్ఃపొట్ట చేతబట్టుకోని తెల్లవారుజామున ప్రాణాలను పణ్ణంగా పెట్టి పరిసరాలను శుభ్రం చేస్తుంటే నాగారం మున్సిపల్ అధికారులు తమను నిత్యం వేధిస్తున్నారంటూ కార్మికులు నిరసనకు దిగారు. తమ కుటుంబాల ఆర్థిక స్థితిగతులు ఏపాటివో నాయకులందరికి తెలుసునని అంతమాత్రాన కనీసం తోటి మనుషులమే గుర్తింపు నాగారం మున్సిపల్ అధికారులు ఇవ్వకపోతుండటం సిగ్గుగా ఉందని కార్మికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు కార్మికులు బుధవారం పలు డిమాండ్లతో మద్దూర్ సంఘ్ అద్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు దర్నాకు దిగారు. తమను డిమాండ్లను వెంటనే పరిష్కారం చూపాలంటూ భీష్మించుకోని కూర్చోగా వారికి సంఘ్ అధ్యక్షులు రాము, సలహదారులు మునిగంటి సురేష్, బిఎంఎస్ అధ్యక్షులు పురుషోత్తం, కార్యదర్శి పరమేష్లు సంఘీభావం ప్రకటించారు.

మద్దూర్ సంఘ్ కార్మికుల ధర్నాడిమాండ్స్: గ్రూప్ల తోలిగించి మున్సిపాలిటీ నుండి ప్రతి కార్మికునికి వేతనాలు చెల్లించాలి. శివారు మున్సిపాలిటీలో ఉన్న వేతనాలను నాగారం మున్సిపాలిటీలో కుడా అమలు చేయలి. గ్రామ పంచాయతి నుండి పనిచేసినటువంటి కార్మికులను మున్సిపల్ కార్మికులగా గుర్తించాలి. డ్రైవర్లను డ్రైవర్ల గుర్తించి డ్రైవర్ వేతనాలు ఇవ్వాలి (డ్రైవర్ పని తప్ప వేరే పని చెప్పరాదు). జవానులను జవానుగా గుర్తించి జవాను వేతనాలు అమలు చేయలి. నెలకు నాలుగు వేతనాలతో కుడిన 4 సేలవులు ఇవ్వాలి.రోజు 8 గంటల కంటే ఎక్కవ డ్యుటి చేసిన్నటు అయితే ఓటి ఇవ్వాలి. కార్మికుల పైనా మున్సిపల్ అధికారుల వేదింపులు అపాలి.సుమారు 200 మందితో కార్మికులు న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలంటూ సమ్మె చేయగా మున్సిపల్ కమిషనర్ రాజేశ్కుమార్, ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డిలు స్పంధిస్తూ మా పరిధిలో ఉన్నవాటిని పరిష్కరిస్తామని, లేనివి ఉన్నతాధికారులకు లేఖ రాస్తామని హామీ ఇచ్చారు. దీంతో దర్నా తత్కాలికంగా విరమించిన వారం రోజులలో మా న్యాయమైన డిమాండ్స్ పరిష్కరిచంకపోతే మళ్ళీ సమ్మె చేస్తామని హెచ్చరించారు.

## పిఆర్టియుటిజి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

● ప్రోగ్రెస్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్



దోమ, మేజర్న్యూస్ (ఆగస్టు 21)ః దోమ మండల శాఖ ఆధ్వర్యంలో కిష్టాపూర్, బడెంపల్లి, దాదాపూర్, దోమ, మోత్కూర్,ఐనాపూర్, బొంపల్లి తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి డి. అమర్నాథ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్. కేశవులు, కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బదిలీలు, ప్రమోషన్స్ను విజయవంతంగా పూర్తి చేయించిన రాష్ట్ర శాఖకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. 317 జిఓ ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి.2022 జులై నుండి రావాల్సిన నాలుగు పెండింగ్ డి ఏ లు మంజూరు చేయాలి. 50% ఫిట్మెంట్ తోపి ఆర్ సి నీ ప్రకటించాలి. 10,11 జి. ఓ లను మర్చిబి ఇ డి అర్హత గల ఏస్ జి టి ఉపాధ్యాయులందరికిపి ఏస్ ఎచ్ ఏం గా అవకాశం కల్పించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ రద్దుపరిచి ఓల్డ్ పెన్షన్స్ స్కీమును అమలు చేయాలి.ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాద్యులు గోపాల్, కృష్ణయ్య, జిల్లా భాద్యులు వేణుగోపాల్, భీమ్యానాయక్, ఎల్లారెడ్డి భీమయ్య, వెంకటయ్య, వీరప్ప, యాదగిరి, కృష్ణం గౌడ్, రాజేష్, రాజ్ కుమార్, చైతన్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా డ్రోన్ కెమెరాలు ఎగరవేస్తే చర్యలు



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్ఐ అబ్దుల్ రవూఫ్

బొంరాస్పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 21): అనుమతులు లేకుండా డ్రోన్ కెమెరాలు ఎగరవేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని బొంరాస్పేట్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక పోలీస్స్టేషన్లో విలేకరులతో మాట్లాడారు. బొంరాస్పేట్ మండలంలోని లగచర్ల, రోటిబండ, పులిచర్ల కుంట తండాల సమీపంలో కొందరు వ్యక్తులు పోలీసులు, అధికారుల అనుమతి లేకుండా డ్రోన్ కెమెరాలు ఎగరవేస్తున్నారన్నారు. దీంతో ప్రజల ప్రైవేసికి భంగం కలిగించినట్లు అవుతుందన్నారు. అనుమతి లేకుండా ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గంగసాగర్ గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ సెక్రటరీని నియమించాలి

● కేవీపీస్ జిల్లా నాయకులు ఉప్పలి మల్కయ్య



యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 21)ః మండలం పరిధిలోని గంగసాగర్ గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ సెక్రటరీని నియమించాలని కేవీపీస్ ఆధ్వర్యంలో గ్రామంలో పరుశుధ్య పనులు మౌలిక సదుపాయాలు కల్పించాలని మండల పరిషత్ సూపర్డెంట్ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా నాయకులు ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ... గంగసాగర్ గ్రామానికి పంచాయతీ సెక్రటరీ లేక గ్రామంలో పారిశుధ్య పనులు చేయడం లేదు, గత 2 ఏండ్ల నుండి విధి దీపాలు పెట్టక గ్రామం అంధకారంగా మారింది అని,గ్రామంలో ఎక్కడ చూసినా అపరిశుభ్రత ఉండడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర అనారోగ్యలకు గురివుతున్నారు. గ్రామ ప్రత్యేక అధికారికి గ్రామ సమస్యల కోసం తెలియచేయడానికి ఎన్ని సార్లు ఫోన్ చేస్తే రెస్పాండ్ అవ్వడం లేదు తక్షణమే ఎంపీడీఓ ,ఎంపీవో గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని మౌలిక సదుపాయాలు కల్పించాలిలేనిచో గ్రామస్తులందరిని ఐక్యం చేసి ఎంపీడీఓ కార్యాలయం ముట్టడిస్తాం అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సిములు జగన్నాతం,మల్లేష్బలవంతు,తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లి - మేడ్చెల్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

● రోడ్డు విస్తరణలో ఎదురవుతున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలి ● జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 21)ః జాతీయ రహదారి నేషనల్ హైవే – 44 రోడ్డు విస్తర్ణలో భాగంగా బోయిన్ పల్లి నుండి మేడ్చెల్ వరకు రూ.లు వెయ్యి కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులలో ఎదురయ్య సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సహకరించి, నిర్మాణ పనులు పూర్తయ్యేల చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పోట్రూ అధికారులను ఆదేశించారు. బోయిన్ పల్లి నుండి మేడ్చెల్ వరకు నిర్మిస్తున్న 6 లైన్ల రోడ్డు విస్తరణ పనులపై బుధవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్సు హాల్లో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో



సమావేశంలో పాల్గొన్న అధికారులు.

కలిసి కలెక్టరు గౌతం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రోడ్డు విస్తరణలో ఎదురవుతున్న సమస్యల గురించి నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టరును అడిగి విషయం తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణలో చేపట్టే స్థలంలో నిర్మాణాలు అయి ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు నిర్మాణంలో అడ్డుగా ఉన్న పెట్రోల్ బంక్ లకు సంబంధించిన అనుమతులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారికి సూచనలు చేశారు. అండర్ పాస్ స్లిప్ రోడ్ పనులు, విద్యుత్ టవర్స్, డ్రెయిన్లు, పైప్ లైన్స్ పనులకు ఆటంకం కలుగకుండా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.హెచ్.ఎ.ఐ, ఆర్డిఓలు వెంకట ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీని సందర్శించిన డీజీపీ డాక్టర్ జితేందర్

● ట్రైనీ ఎస్సైలతో ముచ్చటించిన డీజీపీ



ట్రైనీఎస్సైలను ఉద్దేశించి మాట్లాడుతున్న డీజీపీ

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21) : పోలీసు వృత్తిలో ఎక్కువ సమయాన్ని ప్రజా సేవకే పరిమితం కావాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. అకాడమీలో శిక్షణ పొందుతున్న 547 మంది ట్రైనీ ఎస్సైలతో కాసేపు మాట్లాడారు. అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్ట్ డీజీపీని సాదారంగా ఆహ్వానించారు. శిక్షణార్థులు తమ కెరీర్‌లో క్రమశిక్షణను పెంపొందించుకోవాలని అన్నారు. వారి కెరీర్‌లో ఒక పోలీసు అధికారి బాధ్యతలను నిలబెట్టుకోవడానికి కృషి చేయాలని సూచించారు. ఈ మేరకు ఇండక్షన్ ట్రైనీలకు అన్ని అంశాలు, ట్రైనీలకు అందిస్తున్న సదుపాయాలను డైరెక్టర్ డీజీపీకి క్షుణ్ణంగా వివరించారు. అనేక మంది ట్రైనీలు డాక్టర్ జితేందర్‌తో మాట్లాడే అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. ప్రజల పట్ల మర్యాదను కలిగట ఉండాలన్నారు. ఫిర్యాదు దారుల పట్ల సానుభూతి చూపడం ద్వారా మంచి ప్రవర్తనను పెంపొందించుకోవాలని తెలిపారు. శిక్షణార్థులకు ముందున్న సుదీర్ఘ సేవలను గుర్తు చేస్తూ పోలీసు వృత్తి పట్ల మక్కువ, గౌరవం కలిగి ఉండటం వారి విజయానికి కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ డి.మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సి.నర్మద, సునిత మోహన్, అకాడమీలోని అసిస్టెంట్ డైరెక్టర్లు, ఫ్యాకల్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే .. రోడంత చిత్తడే

● వర్షపు నీరు నిలిచి.. రాకపోకలకు అంతరాయం
● నరకం చూస్తున్న సాయి నగర్ కాలనీవాసులు
● అధికారులు పట్టించుకొండయ్య



యాచారం మేజర్ న్యూస్ ( ఆగస్టు 21): యాచారంలో ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల అంజయ్య, ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షుడు వీరబొమ్మల శ్రీనివాస గుప్తా, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ చారి అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యాచారంలో సాయి నగర్ కాలనీలో ఇటీవల కురిసిన వర్షానికి గుంతల్లో నీరు చేరి చెరువులుగా తలపిస్తున్నాయి. రాత్రి వేళల్లో సరిగా కనిపించలేక గుంతలో పడి వాహనదారులు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ఏళ్ల తరబడి రోడ్ల మరమ్మతులు చేయకపోవడం మండల కేంద్రంలో రహదారులన్నీ మరి అద్వానంగా మారాయి. గ్రామపంచాయతీ అధికారులకు రోడ్ల సమస్యలన్నీ పరిష్కరించాలని గతంలో మెమోరండం ఇవ్వగా గ్రామపంచాయతీలో నిధులు లేవని, రోడ్ల నిర్మాణ పనులు చేపట్టలేమని కాలిని వాసులతో సంబంధిత అధికారులు తెలిపారు.వర్షపు నీరు వల్ల ఈగలు దోమలతో విష జ్వరాలతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. రోడ్ల సమస్యలన్నీ పరిష్కరించలేకపోతే గ్రామపంచాయతీల ముందు ఆందోళన చేస్తామని కాలనీవాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ కలెక్టరేట్‌లో నేడు జాబ్ మేళా

● ఎం. రాధిక, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి



జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారిణి రాధిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 21)ః మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం అధ్వర్యంలో, ఈ నెల 22న, కలెక్టరేట్ లోని ఎస్ – 9 ఆఫీసు లో జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు జాబ్ మేలా నిర్వహిస్తునట్లు ఆ శాఖ అధికారిణి ఎం.రాధిక తెలిపారు. ఈజాబ్ మేళా లో పాల్గొంటున్న కంపెనీ వివరాలు ఇలా ఉన్నాయి. 1. జ్యోషిత గ్రూప్ – పోస్టులు 900 లు – సేల్స్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీలు, విద్యార్హత ఏదైన డిగ్రీ, వేతనం రూ. 15,000లు. 2. టెలీ కాలర్స్, ఖాళీలు – 30, విద్యార్హతలు ఎస్.ఎస్.సి, ఇంటర్, వేతనం రూ. 12,000 లు. ఆసక్తి గల యువతీ, యువకులు టీటీటీ.ఞజీఛి.జౌటి.జీ ఞౌట్టుజూలో రిజిస్టర్ చేసుకోవాలి. జాబ్ మేళాలో కంపెనీల హెచ్.ఆర్ ప్రతినిధులు ఇంటర్వ్యూలు తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి ఎం. రాధిక సూచించారు. అదనపు సమాచారం కోసం సెల్ మెంబర్లు : 9866465024, 7386809422 లకు సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనుల నిధులు మంజూరు

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21)ః జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద పనులు ప్రారంభించబడిన 966 పాఠశాలలో 451 పాఠశాలలో పనులు పూర్తి చేసుకోబడ్డాయని ఇందుకు గాను ఎంపీడీవోలు మరియు మండల స్పెషల్ ఆఫీసర్స్, స్క్రూటిని ఆఫీసర్స్ ద్వారా పరిశీలన తర్వాత 4 కోట్ల 41 లక్షల, 52 వేల 751 రూపాయలు డైరెక్ట్‌గా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అకౌంట్లో జమ చేయబడినవని జిల్లా కలెక్టర్ తెలిపారు. అయితే పాఠశాలలన్నింటికీ 25% నిధులు పనులు ప్రారంభించక ముందే మంజూరు చేయబడినవి. ప్రస్తుతం మిగిలిన 75% నిధులను కూడా నిన్న మంజూరు చేసినట్లు ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ తెలిపారు.

# యాదగిరీశుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

● షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
● యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహా స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



స్వామివారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే దంపతులను వేదమంత్రాలతో ఆశీర్వదిస్తున్న అర్చకులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21) : యాదగిరీశుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహాస్వామిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి ప్రత్యేకంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు వారిని వేదమంత్రాలతో ఆశీర్వదించి, స్వామివారి తీర్థప్రసాదాలను అంధజేశారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. శ్రీలక్ష్మీనర్సింహాస్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. సకాలంలో వర్షాలు సంమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని, స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని మొక్కుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని, ప్రజలు నచ్చి, మెచ్చే పాలనను తమ ప్రభుత్వం అంధిస్తుందని ఆయన వివరించారు. యాదగిరిగుట్టతో పాటు స్వర్ణగిరి శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కూడా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తమ కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ బదిలీ

● నూతన జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా మోహన్ రెడ్డి నియమాకం



బదిలైన డిఎిఒ గోపాల్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(ఆగస్టు21) ః జిల్లా వ్యవసాయ శాఖ అధికారి(డిఎిఒ) గోపాల్‌ను బదిలీ చేస్తూ వ్యవసాయ శాఖ కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఆయన స్థానంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న మోహన్ రెడ్డిని నియమించారు.డిఎిఒ గోపాల్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారిగా బదిలీ చేశారు.వికారాబాద్ జిల్లా నూతనంగా ఏర్పాడినప్పటి నుంచి ఇప్పటివరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా గోపాల్ కొనసాగారు.

# ప్రభుత్వ నిషేధిత గుట్కా, గంజాయి విక్రయిస్తే కఠినచర్యలు తప్పవు

★ సి.ఐ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో కిరాణాషాపులు, దాబాలు, బెల్ట్‌షాపులపై దాడులు

★ ఇద్దరిపై అక్రమ మద్యం కేసులు, మరో ఇద్దరిపై గుట్కా కేసులు నమోదు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 21): ప్రభుత్వం నిషేధించిన గుట్కా, గంజాయి వంటి హానికర పదార్థాలతో పాటు అక్రమంగా మద్యం విక్రయాలు జరిపేవారిపై చట్టరీత్యా కఠినచర్యలు తప్పవని ఆమనగల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌కుమార్ హెచ్చరించారు. ప్రజారోగ్యాన్ని కాంక్షించి రాష్ట్ర ప్రభుత్వం పోలీసుశాఖ ద్వారా చేపడుతున్న చర్యలకు ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి ఆదేశాల మేరకు సి.ఐ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాలతో పాటు కొందుర్గు మండలాలకు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేష్, వరప్రసాద్, శ్రీకాంత్, కృష్ణయ్య, పోలీసు సిబ్బందితోచ కూడిన నాలుగు బృందాలు బుధవారం పట్టణంలోని కిరాణాషాపులు, బెల్ట్‌షాపులతో పాటు దాబాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా మద్యం కలిగిఉన్న ఇద్దరిపై కేసులు నమోదు చేయడంతో పాటు ప్రభుత్వం నిషేదించిన గుట్కాలు కలిగివున్న మరో ఇద్దరిపై కేసులు నమోదుచేసినట్లు సి.ఐ ప్రమోద్‌కుమార్ వెల్లడించారు. ఎవరైనా అక్రమ మద్యం, గుట్కా కలిగివున్నా, విక్రయాలు జరిపినా అదే విధంగా ప్రభుత్వం నిషేదించిన గంజాయి వంటి ఇతర హానికర పదార్థాలు విక్రయించినా, కలిగివున్నా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఆయా మండలాలకు చెందిన ఎస్.ఐలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.అదే విధంగా ఆమనగల్లు సి.ఐ ప్రమోద్‌కుమార్ నేతృత్వంలో క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు పట్టణంలోని పలు దుఖాణాల్లో సోదాలు నిర్వహించారు.



ఈసందర్భంగా గంజాయి, గుట్కా వంటి హానికర పదార్థాలు క్రయ విక్రయాలు జరుపరాదని, ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిషేదిత వస్తువులు, పదార్థాలను కలిగివుంటే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని క్రైంబ్రాంచ్ పోలీసులు హెచ్చరించారు. ఈ సోదాల్లో కొందుర్గు ఏఎస్ఐ రాంచందర్, క్రైంబ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ రజినికాంత్, కానిస్టేబుళ్ళు శ్రీధర్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా జమలాపురం రాంకిషన్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామానికి చెందిన జమలాపురం రాంకిషన్ భారతీయ జనతాయువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితుల య్యారు. జాతీయ బీసి సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర బీసి యువజన సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులుగా పనిచేయడంతో పాటు తెలంగాణ మలిదశ ఉధ్యమంలో 2009 నుండి 2014 వరకు ఉస్మానియా యూనివర్సిటిలో కీలకభూమిక పోషించినట్లు రాంకిషన్ తెలిపారు. బిజెవైఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గసభ్యులుగా తాను అందించిన సేవలను గుర్తించిన బిజెపి రాష్ట్ర కమిటి బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా నియమించినట్లు తెలిపారు. తనకు బిజెవైఎం రాష్ట్ర కమిటిలో అవకాశం కల్పించిన రాష్ట్ర పార్టీ నాయకులు, సహకరించిన జాతీయ బీసి కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. తనపై ఉంచిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి బీజెపి బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తానని ఈ సందర్భంగా రాంకిషన్ వివరించారు.



# బాధిత కుటుంబాలకు కడ్తాల్ మాజీ సర్పంచ్ రూ. 10వేల ఆర్థిక సహాయం





కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21): కడ్తాల్ గ్రామానికి చెందిన తల్లోజు బాలచారి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు నర్సింహ్మా రెడ్డి బాలచారి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థికసహాయం అందించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాపడుతున్న గురిగళ్ళ పెంటయ్యను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్యపడవద్దు అండగా తానున్నానని తెలిపి, ప్రభుత్వం ద్వారా ఎల్‌ఓసి అందే విధంగా చర్యలు తీసుకుంటామని పెంటయ్యకు భరోసానిచ్చారు.బాధత కుటుంబీకులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన సమయంలో లక్ష్మీనర్సింహ్మారెడ్డి వెంట మాజీ సర్పంచ్ తిరునగరి వేణుగోపాల్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్‌అలీ, మాజీ వార్డు సభ్యులు గురిగళ్ళ జంగమ్మ రామచంద్రయ్య, స్థానిక నాయకులు మంగల్‌పల్లి నర్సింహ్మా, తల్లోజు యాదయ్యాచారి తల్లోజు వేణు, ఇర్షాద్, కొప్పు కృష్ణ, మహేష్, శ్రీశైలం, శ్రీకాంత్,కృష్ణ తదితరులున్నారు.

# టవర్లతో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

–తెలంగాణ పొల్యూషన్ బోర్డు మెంబర్ సత్యనారాయణరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 21): విద్యుత్ టవర్లతో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలంగాణ పొల్యూషన్ బోర్డు మెంబర్, రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రేగడిఘనాపూర్, దేవరంపల్లి, ఖనాపూర్, అంతారం గ్రామాల మీదుగా వెళ్తున్న విద్యుత్ టవర్ల పనులను రైతులతో కలిసి అడ్డుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహేశ్వరం–బీదర్ 765 కిలో వాట్ల లైన్లు, టవర్లో రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, సంగారెడ్డి జిల్లాల రైతులు భూములు కోల్పోతున్నారని వారికి పరిహారం జరిగే వరకు న్యాయపోరాటం చేస్తామని తెలిపారు.తెలంగాణ 165కిలో మీటర్ల 3200 ఎకరాల భూమికి నష్టం కలుగుతుందని అన్ని గ్రామాల్లో భూముల ధరలు రెండు నుంచి ఐదు కోట్లు ఉన్నాయని, భూముల భవిష్యత్తు, తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కరెంట్ చట్టం 2003 ప్రకారం, 2013 భూసేకరణ చట్టాలు రాజ్యాంగానికి విరుద్ధంగా పనిచేస్తున్నాయని, వీరి మోసాలను అరికట్టేందుకు రైతులందరూ సంఘటితమై న్యాయపోరాటం చేయాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21): నందిగామ మండల పరిధిలోని ఎమ్ఎస్ఎన్ కంపెనీ సమీపంలో 44వ నంబర్ జాతీయ రహదారిపై ఈనెల 20న జరిగిన రోడ్డు ప్రమాదంలో 47యేండ్ల వయసుగల ఓ వ్యక్తి మృతిచెందినట్లు నందిగామ పోలీసులు తెలిపారు. మంగళవారం రాత్ర 9–30 గంటల సమయంలో జాతీయ రహదారి బైపాస్ రోడ్డులో మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం లిభ్యతాండకు చెందిన నేనావత్ చందు (47) అతని భార్య జ్యోతితో కలిసి ఏపి12డి 4776 నంబర్ గల ద్విచక్ర వాహనంపై షాద్‌నగర్ వైపు రాంగ్ రూట్‌లో వెళ్తుండగా ఎదురుగా టిఎస్07హెచ్‌జడ్7013 నంబర్ గల ద్విచక్రవాహనంపై హైద్రాబాద్ వైపు వెళ్తున్న షాద్‌నగర్ ఫరూక్‌నగర్ మండలానికి చెందిన మిద్య సురేష్ బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో షాద్‌నగర్ వైపు వెళ్తున్న నేనావత్ చందు, అతని భార్య బైక్‌పై నుండి కిందపడగా అదే సమయంలో కెఏ51ఏ 5484 నంబర్ గల ట్రక్ రాంగ్ రూట్‌లో రావడంతో నేనావత్ చందు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఈమేరకు సంఘటనా స్థలానికి చేరుకొని చందు మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటి ఆసుపత్రికి తరలించి కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# రైలుపట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



కొత్తూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 21): కొత్తూర్ మండలం వినాయక స్టీల్స్ సమీపంలో రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు. మృతుడి వయసు 40 నుండి 45యేండ్ల మధ్య ఉండొచ్చని, గుర్తుతెలియని రైలు ఢీకొట్టి సదరు వ్యక్తి మృతిచెందినట్లు రైల్వే పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. మృతుడిపై నుండి వివిధ రైళ్ళు వెల్లడంతో శరీరం నుజ్జు నుజ్జు కాగా తిమ్మాపూర్ స్టేషన్‌మాస్టర్ రహమత్ ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటి ఆసుపత్రికి తరలించారు.